# నిజమయ్యే కలలు

-కె. రాజేష్



చాలా కాలం క్రిందట చిత్రగిరి అనే రాజ్యాన్ని మహీపతుడు అనే మహారాజు పరిపాలిస్తుండేవాడు.

ఆ మహారాజుకు రాజ్యకాంక్ష చాలా ఎక్కువ.

తన చుట్టూ వున్న రాజ్యాలన్నింటినీ జయించి, ఆ రాజ్యాలకు తాను చక్రవర్తి కావాలనుకునేవాడు.

అతనెప్పుడూ అన్ని రాజ్యాలనూ జయించినట్టూ, తాను గొప్ప చక్రవర్తి అయినట్టూ ఊహించుకునేవాడు.

సాధారణంగా మనిషి మనసు అంతఃపొరల్లో వున్న భయాలు, వాంఛలు, అవసరాలన్నీ నిద్రలో కలల రూపంలో వస్తుంటాయి.

అదే విధంగా మహీపతునికి కూడా కోరికల రూపమైన ఆ ఊహలే అతనికి కలల్లో దర్శనమిచ్చేవి. ఆ కలలలో మహీపతుడు అన్ని రాజ్యాల మీదా దండెత్తి విజయ పతాకాన్ని ఎగురవేశాడు. అందరు రాజులనీ ఓడించి, ఏక చక్రాధిపతియై, తన స్వర్ణ సింహాసనం మీద ఠీవిగా కూర్చుని చిరునవ్వు వొలకిస్తోండగా, ఓడిపోయిన రాజులందరూ అతని ముందర తలలు వంచి, "మీరే మాకు చక్రవర్తి! మీకు మేము దాసులం (సామంతులం)" అని అంటుండడం కన్పించేది.

ప్రతి రోజూ ఆ దృశ్యం అతని కలలలో దర్శనమిచ్చేది. వాటిని తల్చుకుంటూ మహీపతుడు పొంగిపోయేవాడు. నిజంగా తను అంత గొప్ప చక్రవర్తి అయితే ఎంత బాగుంటుందో అని అనుకునేవాడు.

కాని ఎలా? మిగతా రాజ్యాలతో పోల్చి చూస్తే తన రాజ్యం ఎంతోచిన్నది. యుద్ధానికి అవసరమయిన సైన్యం విషయంలోనే కాదు ప్రతి విషయంలోనూ తన రాజ్యం చిన్నదే!

అందుకే మహీపతుడు ఏమీ చేయలేక వూరకుండేవాడు. "కలలో మాత్రమే చక్రవర్తిగా వుంటూ అల్పసంతోషిగా వుండవల్సిందేనా? ఇలలో కాలేనా..?" అంటూ కుమిలిపోసాగాడు. ఒక పక్క అతని మనసులో మాత్రం రోజు రోజుకూ అన్ని రాజ్యాల మీదా పెత్తనం చెలాయించాలనే కోరిక బలపడసాగింది. అయినా ఏమీ చేయలేక, తన కలలు నిజమయ్యేలా చేయమని కోటిదేవుళ్ళకు మొక్కుకునేవాడు.

అలా అతను 'నేను నిజంగానే చక్రవర్తి అయ్యే తరుణం ఎప్పుడు వస్తుందో..?" అని ఎదురుచూడసాగాడు.

తర్వాత కొన్నాళ్ళకు నిజంగానే అతని కల నిజమయ్యే తరుణం వచ్చింది.

ఒకరోజు రాత్రికి మహీపతి మహారాజు యధావిధిగానే తన స్వప్నలోకంలో విహరించసాగాడు. రోజులాగే ఆ రోజు కూడా మహీపతునికి తన ఊహాదృశ్యం కనపడింది. కనబడుతూనే నిద్రలేచి "ఎంత మంచి కలో...! ఈ కల నిజమయితే ఎంత బాగుణ్ను. రోజూ ఎంత మంది దేవుళ్ళను మొక్కుకున్నా లాభం లేకపోతోంది? ఏ దేవతైనా తన కలలు నిజమయ్యేలా వరమిస్తే భలే వుంటుంది!" అనుకున్నాడు.

రోజూ అదే కోరిక కోరి కోరి విసిగిస్తున్న మహీపతుడ్ని చూసి తథాస్తులోకంలోని ఒక తథాస్తు దేవత విసుగుతో "తథాస్తు" అనేసింది!

అంతే! ఆ రోజునుంచి మహీపతుని కలలు నిజంగానే నిజమవ్వసాగాయి.

తన కలలు నిజమవుతున్నాయని గ్రహించిన

## వేసవిలో పిల్లల జాగ్రత్తలు



పరీక్షల భారం దిగిపోయాక వచ్చే ఈ సుదీర్ఘ సెలవులు పిల్లల మానసిక వికాసంలో ఎంతో ముఖ్యమైన ప్రభావాన్ని కలిగిస్తాయి. కనుక వారిని వ్యక్తిత్వ వికాసం, మానసిక పరిణతికి ఉపయోగించే చర్యలలో, కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలి.

పిల్లలను గ్రామాలకు పంపడం ఉత్తమం, అమ్మమ్మలు, బంధువుల దగ్గరకు పంపితే మంచిది. అయితే అక్కడ వారిని ప్రేమగా చూసుకునే వాతావరణం ఉండాలి.

పిల్లలను ప్రతి విషయానికి నియమాలతో, ఆంక్షలతో నిర్బంధించకుండా స్వేచ్ఛగా పనులు చేసుకోనివ్వాలి. వారికి ఇష్టమైన వంటకాలు వండి పెట్టడం, పిక్‌నిక్‌లకు తీసుకుపోవడం చేయాలి. వేసవి శిబిరాల్లో వారికి ఆసక్తి ఉన్న కోర్సుల్లో చేర్పించాలి. పిల్లలకు ఈ కోర్సుల ద్వారా మానసికోల్లాసం కలుగుతుందో లేదో పరిశీలించి మరీ చేర్పించాలి. కథల పుస్తకాలు, కామిక్స్, సులభతరంగా ఉండే జనరల్ నాలెడ్జి పుస్తకాలు కొనిపెట్టండి. అవసరమైతే పిల్లలను లైబ్రేరీలలో కూర్చోబెట్టాలి.

పిల్లలు ఏదైనా సబ్జెక్టులో వీక్‌గా ఉంటే వాటిలో కోచింగ్ ఇప్పించండి, అయితే గంటల తరబడి చదవమని నిర్బంధించకూడదు. ముఖ్యంగా ఆ సబ్జెక్టుకు సంబంధించిన ప్రాథమిక సూత్రాలను బోధిస్తే మంచిది.

ప్రిపరేటరీ కోర్సుల పట్ల పిల్లలకు ఆసక్తి ఉంటే చేర్పించాలి, పిల్లల ఆసక్తులు, అభిరుచులు తెలుసుకోవడానికి ఈ ఆటవిడుపు సమయంలో ప్రయత్నిస్తే పాఠశాలలు ప్రారంభమయ్యాక చదువుల సమయంలో ఈ పరిశీలన చాలా ఉపయోగపడుతుంది. చదువులలో ఉన్నత స్థితికి రాగలరు.

- యం. దీపలక్ష్మి

## పిల్లలు పడుకుని చదవకూడదు



పడుకుని చదవకూడదనేది పెద్దలు పిల్లలకి చెప్పాలి. చెప్పినా కూడా కొందరు పిల్లలు మాకు పడుకుని చదివితేనే బాగుంటుందంటారు. ఆ భంగిమ శరీరానికి బాగుంటుందేమోకాని మెదడుకు, చదువుకు మాత్రం మంచిదికాదు.

నిటారుగా కూర్చుని చదివినప్పుడే మెదడు చురుకుగా పని చేస్తుంది, జ్ఞాపక శక్తి కూడా బాగుంటుంది. చదువుకి దృష్టి కేంద్రీకరణ అనేది అవసరం. మెదడు ఏమాత్రం రిలాక్స్ అయినా పుస్తకంలోనిది జ్ఞాపక శక్తి భాగంలోకి వెళ్ళదు.

పడుకునే భంగిమ రిలాక్సింగ్‌కి చెందినది. ఆ విషయం మెదడుకు తెలుసు. అందుకే పడుకోగానే మెదడు చురుకుదనం తగ్గిపోయి విశ్రాంతిలోకి వెళుతుంది. కాబట్టి పడుకుని చదువుకునే అలవాటు వున్న పిల్లలకు తల్లి దండ్రులు నెమ్మదిగా చెప్పి ఆ అలవాటు ఉంటే మాన్పించటం మంచిది.

- డి. చందువంశీ

మహీపతుడు మురిసిపోతూ మరీ నిద్రలోకి జారుకునేవాడు.

తథాస్తు దేవత వరం వల్ల నిజమవ్వసాగాయి అతని కలలన్నీ! పొరుగుదేశాల మీద తను విజయం సాధించినట్టు వచ్చే కలలన్నీ నిజమవుతున్నాయి. త్వరలోనే తాను కోరుకునే అన్ని రాజ్యాల మీదా ఆధిపత్యం చెలాయించగలిగే చక్రవర్తి అవబోతున్నందుకు, తన కల నెరవేరబోతున్నందుకు మురిసిపోసాగాడు మహీపతుడు. అతని ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

అలా కొన్ని రోజులు గడిచాయి. అయితే అన్ని సార్లు మంచి కలలే వస్తాయా? అప్పుడప్పుడూ భయంకరమైన చెడు కలలు కూడా వస్తుంటాయి మరి!

ఒక రోజు మహీపతుడు తనలోతాను "అన్ని రాజ్యాల మీదా దండెత్తి విజయం సాధిస్తూ వస్తున్నాను. విజయం సాధించిన వారికి శత్రువులెక్కువంటారు పెద్దలు! నాక్కూడా ఎవరన్నా శత్రువులు ఉన్నారా?" అని ఆలోచించాడు. నిజంగానే ఎవరైనా శత్రువులు వుండి, తనను చంపడానికి ప్రయత్నిస్తున్నారా? అనే అనుమానం వచ్చి కొద్దిపాటి భయం వేసిందతనికి. మళ్ళీ తనకు తానే సర్ది చెప్పుకుంటూ వుంటే ఏంటి? వారిని తుద ముట్టిస్తాను అనుకుని మెల్లగా నిద్రలోకి జారుకున్నాడు.

అతనిలోని కొద్ది పాటి భయమే ఆ రోజు అర్ధరాత్రి అతనికి ఓ భయంకరమైన కల రూపంలో దర్శనమిచ్చింది. అలాంటి కలలు వస్తాయని వూహించివుంటే తన కలలు నిజమవ్వాలని కోరుకునేవాడే కాదు. ఆ కలలో తన సైన్యాధిపతి నిద్రిస్తున్న తనను సైన్యంతో చుట్టుముట్టి బంధించాడు. తాను జయించిన రాజ్యాల రాజులతో సైన్యాధిపతి చేతులు కలిపి రాజ్యాన్ని తన వశం చేసుకున్నాడు. తాను బ్రతికుంటే ఏ నాటికైనా ప్రమాదమని చంపటానికి నిర్ణయించుకున్నాడు. మహీపతుడిని చంపటానికి సేనాధిపతి కరవాలాన్ని పైకెత్తాడు.

అంతే....!!

గట్టిగా అరుస్తూ లేచికూర్చున్నాడు మహీపతుడు. అది కలని తెలుసుకోవడానికి లిప్తకాలం పట్టింది. తన కలలు వాస్తవరూపం ధరిస్తాయిని తెల్సి గజ గజా వణికిపోయాడు మహీపతుడు.

అంతలో ఎక్కడినుండో సేనాధిపతి సైనికులతో దూసుకువచ్చి చుట్టుముట్టాడు. అప్పటికి పక్షం రోజులు ముందునుండే రాజును బంధించడానికి పొరుగురాజులతో చేతులు కలిపి పథకం సిద్ధం చేసికొని వున్నాడు సేనాధిపతి.

రాజు బ్రతికుంటే ఏనాటికయినా తనకు సమస్యలు ఎదురవుతాయని సైన్యాధిపతి రాజును చంపటానికి నిర్ణయించుకున్నాడు. ఒరలోనుండి కరవాలాన్ని లాగి, మహీపతుని గుండెల్లో సూటిగా పొడిచాడు.

"రాజ్య కాంక్షతో కన్న కలలు నిజం కావాలని ఎవ్వరూ కోరని వింతవరం కోరి, ఎందరి ఉసురో పోసుకున్నాను నేను. నా వరమే నాకు శాపమై, నా రాజ్య కాంక్షే నాపాలిట మృత్యువై నేడు నాప్రాణం మీదకు వచ్చింది" అని విచారిస్తూ " ఓ దేవుడా! వచ్చే జన్మలోనయినా నన్ను చక్రవర్తిగా పుట్టించు" అంటూ చనిపోయాడు మహీపతుడు తను చక్రవర్తిని కాలేదన్న అసంతృప్తితో!

మరణ సమయంలో కూడా పశ్చాత్తాపం చెందకుండా చనిపోయిన మహీపతుడ్ని చూసి, కొందరి జీవితాలింతే! అనుకున్నాడు సేనాధిపతి.